చట్టం సాహితీ లోకం 95814 19999

## బహుముఖ చలన చిత్ర గాయని ఆశా భోంస్లే



ఆమె గానం వసంత కోకిల గానం
ఒక ప్రేమ గీతం పాడినా...
ఒక విరహ గీతం పాడినా...
యువత ను ఉద్రూత లూగించే ర్యాప్ గీతం పాడినా ఆమెకే సొంతం
ఆమె ఎవరో కాదు... బహుముఖ గాయని గా...ప్రసిద్ధి పొందిన ఆశా మంగేష్కర్...
1933 లో ముంబై సంస్థానంలో సాంగ్లి లో దీనానాథ్ మంగేష్కర్ - శేవంతి మంగేష్కర్ దంపతులకు జన్మించినారు ఆశా భోంస్లే..
16 వ ఏటనే గణపతి రావు భోంస్లే తో వివాహం జరిగింది...
అక్క లతా మంగేష్కర్... చెల్లెలు ఉషా మంగేష్కర్ అందరూ తండ్రి దీనానాథ్ మంగేష్కర్ శిక్షణలో సంగీత సరస్వతులైనారు...
ఆశా భోంస్లే 1943 లో... మరాఠీ చిత్రం " మార్ఝూ బాల్" తో ఆరంగేట్రం చేసింది
తనదైన ప్రత్యేక శైలితో అక్క లతా మంగేష్కర్ తో పోటీపడి ముందుకు దూసుకు వెళ్ళింది...
దాంపత్య జీవితంలో కొన్ని ప్రకంపనల నేపథ్యం లో =ఱ బర్మన్ తో వివాహం
ఆమె గాన ప్రవాహానికి అడ్డులేకపోయింది
1966 లో వచ్చిన తీస్రీ మంజీల్ లో
ఓ మేరీ సోనారే.. సోనారే... గీతం కొన్ని దశాబ్దాల పాటు సంగీత ప్రియులను ఓల లాడించింది..
1971 లో హరే కృష్ణ హరే రామ్.. లో దం.. మారో...దం....
అదే సంవత్సరం కారవాన్ చిత్రంలో" పియా తూ..." ఐటమ్ సాంగ్స్ లో
ఆశా భోంస్లే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు...
తెలుగులో కూడా...1981 లో దాసరి గారి పాలు - నీళ్లు చిత్రంలో" ఇది మౌనగీతం...
1988 లో జంధ్యాల గారి దర్శకత్వంలో చిన్ని కృష్ణుడు లో... భర్త బర్మన్ సంగీతంలో..."జీవితం సప్త సాగర సంగమం" అన్న పాట అమెరికా వెళ్ళే ప్రతీ యువతను కుదిపేసింది..
అశ్వమేధం చిత్రంలో ఇళయరాజా సంగీతం లో " సీతాకాలం ప్రేమకు ఎండాకాలం" బాలూ తో కలిసి ఆశా ఆలపించారు..
భారత ప్రభుత్వం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు... తో..పద్మవిభూషణ్ అవార్డులతో సత్కరించింది
11000 సోలో పాటలు పాడి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించిన ఏకైక గాయని పద్మ విభూషణ్ ఆశా భోంస్లే గారు
చివరగా"చందమామ" చిత్రంలో" నాలో ఊహలకు... అనే గీతం.. ఈనాటి తరాలకు కూడా ఒక మధుర గీతమైంది..
ఆ బహుముఖ గాన కోకిల ఆశా భోంస్లే గారికి ఘన మైన నివాళి అర్పిద్దాం...!

కొత్తపల్లి కృష్ణారావు
ఫార్మసీ ఆఫీసర్
ఖమ్మం
8897467671



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఓ వేలిగే సూర్యుడా ...!



ఓ వేలిగే సూర్యుడా
మహానుభావుడా
మార్గదర్శకుడా
మార్గనిర్దేశకుడా
మా అంబేద్కర్ మహాశయా
అంటరానితనం ఎదుర్కొన్నావు
ఆధిపత్య సమాజాన్ని చూశావు
అవరోధాలు దాటి సాగావు
అవమానాలు దిగమింగావు.
చైతన్య స్ఫూర్తితో
జ్ఞాన సముపార్జనతో
అఖండమైన ధైర్యం తో
అమూల్యమైన నాయకత్వంతో
నిత్యం జ్యోతిలా ప్రకాశించావు
ఆదర్శ వెలుగులు పంచావు
అండగా నిలిచావు
రాజ్యాంగ ఫలాలు అందించావు.
అందరి సంక్షేమం కోసం
జనుల మేలుకోసం
నిత్యం పరితపించావు
ప్రజల కోసం నిలబడ్డావు.
నీ ఆశయం గొప్పది
నీ మార్గం విజయవంతమైనది
ఓ సామాజిక శిల్పి
అందుకో మా నీరాజనాలు
ఆత్మీయ వందనాలు.

యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం

-------------



## శ్రీరామ నను బ్రోవుమయ్యా



రామ నీలమేఘశ్యామ ప్రార్థింతురా
నీమమున నిన్నుదల్తు నెనరుంచరా

నీరజలోచన నీవె సమస్తము
ధరణిజవర శ్రీ దాశరథీ
కరుణావార్నిధి శరణు శరణయా
పురుషోత్తమ మముబ్రోవు పరాత్పర

ధర్మ తత్పరుడు దానవాంతకుడు
నిర్మల హృదయుడు నిగమ సన్నుతుడు
కర్మపంకమును కడుగు గంగయని
ధార్మికు లెద తల్చెడు భగవానుడు

భరతాగ్రజుడట పరమాత్ముడు తూ
ణీరముతో శరధులె యింకునట
నారి సంధించ నదులు పొంగునట
తిరుగులేని ధానిష్కుడు ప్రభుడంట

సకల చరాచర జగాన స్వామివి
వికారమందని నింద రహితుడవు
మకిల మంటని చరిత్ర మాధవుండ
విక వేణుధర వేణువై విన్పింతును

రచన:: శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

చట్టం సాహితీ లోకం 95814 19999

## గురువు ఎండిన బెత్తంతో నా వీపుపై చరిస్తే..




నా దేహం పై రక్త సంతకం చేస్తున్నాడని బెదిరిపోయా..
తర్వాత తెలిసింది జీవితాన్ని ఓ జ్ఞానవసంతంగా చిగురింప చేసారని..
అక్షర భిక్ష నొసంగి భవిష్యత్తు జీవన పయనంలో..
ఎత్తుపల్లాలను దాటించే ఒడుపు సూత్రాలు నేర్పించారని..
అనితర సాధ్యమైన రీతిలో వ్యక్తిత్వ వికాసం అందించి..
వేలమందిలోనూ ప్రత్యేకమైన గుర్తింపు లభించేలా అదృష్టం కలుగచేసారని..
జ్ఞానదృష్టితో ఎక్కడో భూమి పొరల్లో చిక్కుకున్న..
బొగ్గు లాంటి నను వెలికితీసి శిక్షణతో..
సానబెట్టి మేలిమి వజ్రంలా లోకానికి అందించారని..
గురువును మించిన శిష్యుడిగా తయారు చేసిన..
మీ నిస్వార్ధ ప్రేమాభిమానాలకు
వెల కట్టలేనని తెలిసీ..
ఆచార్య దేవోభవ అని రోజూ తలచుకుంటే తప్ప..
ఆత్మ సంతృప్తి కలుగదుగా
ఎన్ని జన్మలకైనా తీర్చలేని
దైవ ఋణబంధమేగా..!

గోవర్ధన్ ఆముదాలపల్లి

చట్టం సాహితీ లోకం 95814 19999

## విలువలు.. శిలువలు..



విలువలకు శిలువ వద్దు.
-విలువలకు శిలువలు వద్దు..విశ్వాసం గల కుక్కలు ముద్దు..
బురదలో ఉన్న కలువ అందం,
-నారద బుర్ర సందేశం విందాం ..
-సరదాల చాటున వికృతం వద్దు.
పరదాలు పేరిట వెనుక పబ్బు, క్లబ్స్ వద్దు..
-దురదలు కూడా చర్మ రుగ్మతలు, యుద్ధాలు కూడా అసంబద్ధాలే.
-పాపాలకు కర్మలు అనివార్యాలే,శాపాలకు విరుగుడు విత్తనాలే,
-పుణ్యానికి దానాలే మూల కారకాలు,
-అరణ్యానికి నీళ్లు పోసి త్రాగించలేం..కారుణ్యానికి విషం వేయలేం..
-కారుణ్యానికి ముళ్ళు అడ్డం వేయలేం, -సామీప్య జాలి నాకు సౌందర్య ఆలి,.ఉలి, కాకూడదు ఎవరూ బలి.. ఇది నాకు తొలి,మలి, నెమలి..కోమలి..
-ఉన్మాదులకు అణుబాంబుల గిలి గిలి,దురాక్రమణ కోసం నాకు చక్కలిగిలి..
-విషసంస్కృతికి బీజాలు నారుమడి,దుస్సాంప్రదాయాలకు వేయాలి ఉరి.. -స్వీయ సంస్కరణ పై ఉండాలి గురి,సడలీకరణ,ప్రపంచీకరణ,ప్రైవేటీకరణ సామ్రాజ్యవాదానికి కాలు దువ్వరాదు.... -వైయక్తికమే వాస్తవిక ఆర్థిక శక్తుల మూలాలు,నీచ, నికృష్ట, పాప మనస్తత్వం కుయుక్తులు వద్దు..
-మంచి నేస్తం గ్రంథాలయాలు,జ్ఞానసముపార్జనకు విద్యాలయాలు, ఆధ్యాత్మిక, శోభా తాత్విక చింతన కోసం దేవాలయాలు విలువలకు శిరోధార్యం..
-మానసిక, భౌతిక శ్రమకు ప్రతిఫలం, నాకు సముచితం,నేను,నా కెశీ టి?? అంటే స్వార్థం.. ఐ చ్చికత లో ఉంది,పరమార్థం, జీవిత సార్థకత, సామాజిక సేవ.. విశ్లేషణ అలవరాలంటే విలువలకు శిలువలు వద్దు..

చందు ఆంజనేయులు, విశ్రాంత ప్రాచార్యులు

చట్టం సాహితీ లోకం 95814 19999

## మనసు - మానవత్వం



..............................
మానవత్వం అనేది
మనిషి మనసులో పుట్టిన
ఆలోచనను బట్టి ఉంటుంది

మనసు కదిలిస్తేనే
మనిషి ముందుకు పోతాడు

మనసు ఆడే నాటకములో
మానవత్వం అనేది ఒకటి

పూజలు చేసే వాళ్లంతా
పుణ్యాత్ములు కారు

గుడికి వెళ్లే వాళ్లంతా
గొప్ప భక్తులు కారు

మసీదులకెళ్లే వాళ్లంతా
మహాత్ములు కారు

మనసును బట్టి
ప్రతి మనిషి నడుస్తాడు

మనిషిని మనసు కదిలిస్తేనే
దానధర్మములు చేయగలడు

ఇక్కడ ప్రధానమైనది
ఒక్క మనసు మాత్రమే

మనసు మంచిదైతే
మానవత్వంతో
మనిషి మెలుగుతాడు

మనిషిలో
మానవత్వం ఉండాలి అంటే

అతను పెరిగిన వాతావరణం
అతని ఆలోచనే ప్రధానం

ప్రతి మనిషి మానవత్వంతో
అభాగ్యులను ఆదుకోవాలి

అప్పుడే మనిషిలో మానవత్వం ఉన్నట్లు
.....................................

రచన సాపాటి ప్రభాకర్
తెలుగు తేజం సాహితీ రత్న
కళా రత్నాల వారి నంది అవార్డు గ్రహీత
చరవాణి 81 84 97 44 60
.....................................

చట్టం సాహితీ లోకం 95814 19999

## నా అంబేద్కరుడు:

భారతరత్న
మానవజాతికే
దార్శినికుడు
ఈ ప్రపంచమే
మెచ్చిన
ముద్దుబిడ్డ
విజ్ఞాన ఎవరెస్టు శిఖరం
నిమ్న జాతి వికాస
మేరుపర్వతం...
సమానత్వపు స్నేహశీలి
దేశ రాజ్యాంగ
నిర్మాణ శిల్పి
బహుజనుల
జ్ఞాన వంతెన
ప్రపంచానికే
దిక్సూచి
"నా అంబేద్కరుడు..
ఎన్నెన్నో పట్టాభద్రుల
"విద్యాల పుట్ట"
విద్యనే ఆయుధంగా
మలుచుకున్న
మహాయోధుడు
సర్వ మానవ
అభివృద్ధికి
ధర్మశాస్త్ర చట్టాల
రూపశిల్పి
ఈ ప్రపంచానికే
సంఘసంస్కర్త
ప్రపంచ భవిష్యత్తుకు
దీర్ఘదర్శి
నవయుగ
ఉద్ధారకుడు
"నా అంబేద్కరుడు "
వర్ణ వ్యవస్థ పై
తిరగబడ్డ
దురంధరుడు
"నా అంబేద్కరుడు "
భారత దేశ
జాతిఖ్యాతిని
ఖండాంతరాలు
దాటించిన
విజ్ఞానరాయబారి
"నా అంబేద్కరుడు "
దేశ విదేశాలను
సమీక్షించి
మన దేశానికి
అతిపెద్ద
లిఖితపూర్వక
రాజ్యాంగం
సమకూర్చి
వనకూర్చిన
బహుముఖ
ప్రజ్ఞాశాలి
"నా అంబేద్కరుడు "
దేశ అతిరథులే
సన్మానించిన
భారతరత్న,
"నా అంబేద్కరుడు "
ఎన్ని యుగాలకైనా
పుట్టడేమో...
అంతటి మేధావి...
"నా అంబేద్కరుడు "
తన
"మేధో మదనము"తో
ఈ ప్రపంచాన్నే
మార్చిన
అపార విద్యాశిల్పి
"నా అంబేద్కరుడు "
భవిష్యత్తు
తరాలకు
తానే
ఒక
"తాత్వశాస్త్రగని "
మన దేశ
మనుగడ
అంబేద్కరుని
ఐడియాలజీలో
దాగి ఉంది..
అంబేద్కరుని
కలల
స్వరాజ్యం నిర్మిద్దాం..
అంబేద్కరుని
ఆశయ
సాధనాలు
మోసే
సైనికులమై
పోరాడుదాం...
నేడు 135వ
అంబేద్కర్ జయంతి
సందర్భంగా...

డాక్టర్. కందుల సుధాకర్ తెలంగాణ కేసరి
సేవ రత్న,
స్వర్ణ నంది అవార్డు గ్రహీత
సోషల్ రిఫార్మర్
మాన విలువల
సందేశకుడు,
ఖమ్మం జిల్లా,
9390708322.



చట్టం సాహితీ లోకం 95814 19999

## మాంగళ్యం



మాంగళ్య కేవలం ఒక పసుపు తాడు కాదు.
అది ఇద్దరు వ్యక్తులను దగ్గర చేసే మంత్రించిన తాడు.
?ముక్కోటి దేవతల సాక్షిగా సాగిన బంధం
నాడు వేసిన మూడు ముళ్ల అపూర్వ అనుబంధం.

నల్లపూసల హారం మెడలో పడిన వేళ..
వంద ఏళ్ల తోడుగా ఉంటూ ఇస్తుంది అది ఒక గొప్ప భరోసా.
?పసుపు కొమ్ము పునాదిగా పేరిన ఈ బలం..
మడమ తిప్పని ఇల్లాలి నిశ్చలత్వానికి సంకల్పం.

కంటికి పాపలా భర్తను కాచుకునే ఆ ధైర్యం..
కష్టాల కడలిలో నడిపించే వీరత్వం..
?అగ్ని సాక్షిగా అడుగులు వేసిన నాటి నుండి ఆయుష్షుని పెంచి ఆదుకుంటాయి అవి ఇరువురిని.

సిందూర తిలకం శిరసున నిలిచిన వేళ..
యమపాశం కూడా వెనుకంజ వేయక తప్పునా?
?అనురాగమే అల్లికగా అల్లుకున్న ఈ తాడు..
అర్ధాంగికి ప్రాణవాయువై నిలుచును నిరంతరం.

సతీమణి మౌన ప్రార్థనల ఫలం..
సంసార సాగరానికి శ్రీరామరక్ష ఈ మాంగళ్యం.
?ఎన్ని ఎదురుదెబ్బలైనా తట్టుకునే వజ్రం..
ప్రేమను పంచే ప్రతి ఇంటా ఉండాలి ఈ బలం.

నూరేళ్ల ఆయుష్షు ప్రసాదించే దివ్యాభరణం ....
అదే అనాదిగా సాగుతున్న మాంగళ్య వైభవం.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

---------



